తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
29 జూన్ 2024
పేజీలు : 08
Follow :



# ప్రజల గుండెల్లో మర్రి పేరు చెరపలేవు..!

- మీకు దమ్ముంటే నాలాగా స్కూల్స్ కట్టి చూపించు
- 1రూపాయికి భోజనం పెట్టండి
- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి
- రాష్ట్రంలో ఆందోళనగా శాంతి భద్రతలు
- డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- ఎంఎల్సీ నవీన్ రెడ్డికి బిఆర్ఎస్ ఆత్మీయ సన్మానం

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,జూన్ 28(జనంసాక్షి):
ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో విజయం సాధించిన నవీన్ రెడ్డికి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వైభవ్ గార్డెన్స్‌లో నాగర్ కర్నూల్ మాజీ ఎంఎల్ఏ మర్రి జనార్ధన్ రెడ్డి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు.

## మా కార్య కర్తల జోలికి వస్తే ఊరుకోను

ఈ సందర్భంగా మర్రి జనార్ధన్ రెడ్డి ఇటీవల నియోజకవర్గంలో జరిగిన పరిణామాలపై స్పందించారు. తను తన ట్రస్ట్, వారి కంపెనీ ఆధ్వర్యంలో నిర్మించిన పాఠశాలపై రాజకీయం చేయడాన్ని ఖండించారు. నిర్మించిన పాఠశాలల బోర్డులపై, గోడలపై తన పేరును తీసివేయగలరు అని ప్రజల గుండెల్లో మాత్రం తన పేరును చెరపలేరు అని అన్నారు. దమ్మువుంటే తన లాగా స్కూల్స్ కట్టి చూపించాలి అని అన్నారు. చిన్న చిన్న విషయాలకు కేసులు పెట్టి ఇబ్బందులు గురిచేస్తున్నారు అని అన్నారు, తన ఎమ్మెల్యే గా వున్నని రోజులు నాగర్ కర్నూల్ గా వుండేది, ఇప్పుడు కేవలం 7 నెలల్లో కర్నూల్ ఫ్యాక్షన్ రాజకీయాలకు అడ్డాగా మార్చారని అన్నారు. వారు గెలిస్తే ఏదో ఉద్ధరిస్తారు అని ప్రజలు వారిని గెలిపించారని అందుకే వారికి ఇన్ని రోజులు సమయం ఇచ్చిన అని అన్నారు. దాన్ని ఆసరాగా చేసుకొని అడ్డగోలుగా తమ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకోనన్నారు. 7లో..

## నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి



మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)
తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో జరిగిన 'ఇంపాక్ట్ ఆఫ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ఆన్ తెలంగాణ ఎకనామి 'సెమినార్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని 'సావనీర్'ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ లో విద్యకు సరియైన సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని , పూర్తిగా విద్యావ్యవస్థ ను మరుగున పడేశారని ఆయన ఆరోపించారు. 7లో..



## కడ పనులను వెంటనే ప్రారంభించాలి

### పేట,వికారాబాద్ కలెక్టర్లు

7లో..

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):
కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి కడ క్రింద ఇప్పటికే మంజూరైన నిధులతో పనులను వెంటనే ప్రారంభించాలని చేయాలని నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు.

## హామీలను అమలు చేసి పేదలను ఆదుకోండి..?

న్యాల్ కల్, జూన్ 28, (జనం సాక్షి)



ఎలాగైనా అధికారం హస్తగతం చేసుకోవాలనే ఏకైక లక్ష్యంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ రకాల హామీలను ప్రకటించి అధికారంలో వచ్చిందని. నెలలు గడుస్తున్నా హామీలను అమలు చేసి పేదలను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా వైపల్యం చెందిందని బీఆర్ఎస్ వీ విద్యార్థి విభాగం మండల మాజీ అధ్యక్షుడు, మల్గి గ్రామ మాజీ సర్పంచ్ మారుతి యాదవ్ అన్నారు.

మిగతా7లో

## ప్రజా ప్రతినిధులు ఎప్పటికీ ప్రజా సేవకులు

### 119 నియోజకవర్గాల్లో వనపర్తిని ముందంజలో నిలిపేందుకే ప్రత్యేక దృష్టి

### సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులను సన్మానించిన ఎమ్మెల్యే

వనపర్తి బ్యూరో జూన్ 28 (జనంసాక్షి)
పదవీకాలం తాత్కాలికమని ప్రజా ప్రతినిధిగా ఒక్కసారి ఎన్నికైతే సమాజంలో ఎప్పటికీ ప్రజా సేవకుల గానే మిగిలిపోతామని ఎక్కడ ఎవరు అసంతృప్తి చెందకుండా ప్రజాక్షేత్రంలో ప్రజాసేవను చేస్తూనే ఉండాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం పెద్దమందడి మండలం సర్వసభ్య సమావేశానికి హాజరైన



ఎమ్మెల్యే శాఖలపై అధికారులతో సమీక్షించారు. 7లో..

## కిషోర్ బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలి

ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు అవసరం
జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి 7లో..



సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 28 (జనం సాక్షి)
కిశోర బాలికలు పౌష్టికాహారం తప్పకుండా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి సూచించారు. శుక్రవారం జిల్లా శిశు సంక్షేమ శాఖ,మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో, భేటీ బచావో - భేటీ పడావో కార్యక్రమం సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు.



## శ్రీ రాచన్న స్వామి హుండీ ఆదాయం 2.55 లక్షలు

**కోహిర్ జూన్ 28 (జనం సాక్షి)**

కోహిర్ మండలంలోని సుప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన బడంపేట శ్రీ రాచన్న స్వామి హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. శ్రీ రాచన్న స్వామితో పాటు పక్కనే గుట్టపై వెలిసిన శ్రీ మల్లికార్జున స్వామి హుండీ ఆదాయం రూ. 2,55,335 లభించింది. హుండీలో లభించిన వెండి, బంగారు ఆభరణాలను తిరిగి హుండీలోనే వేసి సీల్ చేశారు. కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శివరాజ్, ప్రతేక అధికారి సంధ్య రాణి, పంచాయతీ కార్యదర్శి అశోక్ రెడ్డి, ఆలయ కార్యనిర్వహన అధికారి శివరుద్రప్ప, ఆలయ సిబ్బంది, అర్చక బృందం, భక్తులు పాల్గొన్నారు.



## ఎంబి ఆస్తులను కాపాడండి

**మఖ్తల్ జూన్ 28 (జనంసాక్షి)**

ఎంబి ఆస్తులను కాపాడండని తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్, సబ్ రిజిస్ట్రార్‌కు జీసి ట్రజరర్ ఏ. టైటస్ రాజేందర్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మక్తల్ శివారు సర్వే నంబర్ 936, 941లో ఎంబి ప్రాపర్టీ భూమి 22 ఎకరాల 33 గుంటలు ఉందని తెలిపారు. ఈ స్థలంలో కొందరు అక్రమంగా ఇల్లిగల్ నిర్మాణాలు చేపట్టారు. నిర్మాణాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంబి సంస్థ భూముల్లో నిర్మాణాలు నిలిపి వేయాలని గతంలో హైకోర్టు ఆదేశించిందని తెలిపారు. వాటిని అమలు చేయాలని సంబంధిత అధికారులను కోరిన ప్రయోజనం లేదన్నారు. ప్రస్తుతం అక్రమార్కులు చెలరేగిపోయి హైకోర్టు ఆదేశాలను బేఖాతర్ చేస్తూ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. ఇట్టి అక్రమ నిర్మాణాలు నిలిపి వేయాలని సంస్థ భూములను కాపాడాలని వారు వినతి పత్రాన్ని అందజేశారు కోరారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఎంబి ప్రాపర్టీ చైర్మన్ రెవ.ప్రసాద్, ఎంబి కాన్ఫరెన్స్ నాయకులు ఎస్.శేఖర్, బిజె.పాల్, జెర్మియా, పి.నెహెమీయ, సుదర్శన్, మక్తల్ ఫీల్డ్ పాస్టర్లు రెవ.ప్రసాద్, ఎస్-ఎస్.రాజులు తదితరులు పాల్గొన్నారు.




## ఏడవ వార్డ్‌లో 'డ్రై డే ఫ్రైడే' కార్యక్రమం

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డిల ఆదేశాల మేరకు శుక్రవారం నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో వార్డ్ కౌన్సిలర్ ఎండి సలీం ఆధ్వర్యంలో డ్రై డే ఫ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా కౌన్సిలర్ ఎండి సలీం డ్రై డే ఫ్రైడే కార్యక్రమంపై వార్డ్ లో ఇంటింటికి వెళ్ళి ప్రజలకు అవగాహనా కల్పిస్తూ వర్షకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నరు. కొళాయి గుంతల్లో,ఇంటి పరిసరాల్లో వర్షం నీరు నిల్వ ఉంచుకోకుండా చూసుకోవాలన్నారు. చెత్తను మీ ఇంటి ముందుకు వచ్చే చెత్త ఆటో లో వేయాలని సూచించారు.వ్యాధులు రావడానికి కారణం అయినా దోమలు, ఈగలు పెరగకుండా వారంలో ఒక రోజు మీ ఇంట్లో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ ఎండి. ఖుద్దుస్, ఆర్పీ పుష్ప, అంగన్వాడీ టీచర్ శివలీల, ఆశ వర్కర్ మున్వర్ సుల్తానా, మున్సిపాలిటీ జవాన్ ప్రకాష్, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

### డీఈఓ కార్యాలయం ముట్టడించిన ఏబీవీపీ నాయకులు

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,జూన్28(జనంసాక్షి):**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నాగర్ కర్నూల్ జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని డీఈఓ కార్యాలయాన్ని ముట్టడించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాలమూరు విభాగ్ కన్వీనర్ నరేష్ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై 15రోజులు గడుస్తున్నా కనీస మౌలిక వసతులు కూడా లేకపోవడం చాలా దురదృష్టకరమైన పరిస్థితి అని అన్నారు. విద్యార్థులకు ఇంకా పుర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందలేదని, అంతే కాకుండ జిల్లాలోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు సరిగా లేక విద్యార్థులు చాలా ఇంబ్బందులు ఎదుర్కొంటున్నారని మండి పడ్డారు. అనేక పాఠశాలల్లో టీచర్లు కొరత ఉండటం కారణంగా పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు విద్యార్థులు నోచుకోవడం లేదని, ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్లు స్కావేంజర్లు లేక విద్యార్థులే అటెండర్లు, స్కావేంజర్లుగా మారిన పరిస్థితులు గత విద్యాసంవత్సరం అనేక పాఠశాలల్లో చూసామని ఈ విద్యా సంవత్సరంలో అయినా అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండ చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. అంతే కాకుండా నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు విద్య సంస్థలు ప్రభుత్వ నిబంధనలను పక్కన పెట్టి ప్రైవేట్ పాఠశాలలు వాటి యాజమాన్యాలు కేవలం డబ్బు సంపాదనే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నాయని అన్నారు. పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు విక్రయించడం ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధం అని తెలిసినప్పటికీ అన్ని ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాలను యథేచ్ఛగా అధిక ధరలకు అమ్ముతున్నారు, అంతే కాకుండా రకరకాల సెక్షన్ల పేరుతో వేల రుపాయల డబ్బులను తల్లిదండ్రులు నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లను ఇవ్వాలని ప్రభుత్వం సూచిస్తున్నా ప్రభుత్వ నిబంధనలు తమకు



పట్టనట్లు ప్రైవేటు పాఠశాలలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కావున వీటన్నిటిపై డీఈఓ వెంటనే స్పందించి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలోని సమస్యలు వెంటనే పరిష్కరించాలని అన్నారు. లేని పక్షంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తుందని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులకు సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది. డీఈఓ స్పందిస్తూ.. తప్పకుండా విద్యార్థులకు సమస్యలు లేకుండా పరిష్కరిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ శివశంకర్ గౌడ్, నగర కార్యదర్శి కార్తీక్, శంతన్, వేంకటేష్, శీరీష, స్వాతి శివ,అనిల్, హరీష్, నీతీష్, విజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు వనపర్తి జెడ్పీ సర్వసభ్య సమావేశం



**తొలి జిల్లా పరిషత్‌కు చివరి జనరల్ బాడీ**

**వనపర్తి, జూన్ 28 (జనం సాక్షి):**

ఈ నెల 29న (నేడు) వనపర్తి జెడ్పీ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ యాదయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగే జనరల్ బాడీ మీటింగుకు జెడ్పీ చైర్మెన్ రాకాసి లోకనాథ్ రెడ్డి అధ్యక్షత వహిస్తారని, ఆ ప్రకటనలో తెలిపారు. జెడ్పీ పరధిలోని అందరు జెడ్పీటీసీలు, మండల పరిషత్ అధ్యక్షులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొంటారని, అందువలన జిల్లా స్థాయి అధికారులు విధిగా హాజరై తమ శాఖలకు సంబంధించిన ప్రగతిని నివేదించాలని కోరారు.

### తొలి జిల్లా పరిషత్‌కు చివరి జనరల్ బాడీ మీటింగు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కేసీఆర్ ప్రభుత్వం వనపర్తిని నూతన జిల్లాగా చేసింది.అందులో భాగంగా వనపర్తికి తొలి జిల్లా పరిషత్ కూడా ఏర్పాటు కావడంతో బీఆర్ఎస్‌కి చెందిన రాకాసి లోకనాథ్ రెడ్డి జెడ్పీ చైర్మెన్‌గా కొత్త పాలకవర్గం 2019 జూన్ 6వ తేదీన ఏర్పడింది .అందుకే ఈ నెల 29న జరుగనున్న జెడ్పీ సర్వ సభ్య సమావేశం చివరిది కానుంది.

# ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను వెంటనే నియమించాలి

### సిపిఎం మండల నాయకులు జక్కుల ఆశన్న, నక్క ఈశ్వర్

**వీపనగండ్ల, జూన్ 28 (జనం సాక్షి)**

వీపనగండ్ల భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఎం) గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వీపనగండ్ల శుక్రవారం గ్రామానికి వచ్చిన వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వీపనగండ్ల మండల కేంద్రంలో ఉన్న ప్రజా సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ తో సిపిఎం మండల నాయకులు ఆశన్న, ఈశ్వర్ మాట్లాడుతూ... గ్రామంలో మురుగు కాల్వల వ్యవస్థ సరిగా లేదు, వీధిలైట్లు వెలగడం లేదని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత వలన విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు గురించి ఆందోళనకు గురవుతున్నారని, అందుకే మొదటగా విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులను పాఠశాలలో నియమించాల న్నారు. అలాగే వ్యవసాయ అవసరాల నిమిత్తం రుణాలు తీసుకున్న రైతుల పేర్లను రుణమాఫీ పట్టిక లో అర్హులైన ప్రతి రైతు పేరు ఉండే విధంగా చూడాలని కోరారు. వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో వ్యవసాయం కోసం రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని వారు కోరారు. సమస్యలపై స్పందించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సమస్యలపై ప్రభుత్వంతో మరియు వివిధ రంగాల అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు జక్కుల ఆశన్న, నక్క ఈశ్వర్, మిద్దె శ్రీనివాస్, రాముడు మరియు ప్రజలు పాల్గొన్నారు.





## ఘణంగా పివి నరసింహారావు జయంతి వేడుకలు

**కోహెడ జూన్ 28:(జనం సాక్షి):**

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం బహుముఖ ప్రజ్ఞశాలి, అపర మేధావి, దేశ మాజీ ప్రధానమంత్రి భారతరత్న పివి నరసింహా రావు 103వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య ఆధ్వర్యంలో ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంద ధర్మయ్య పి.వి.చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు బస్వారాజు శంకర్, మండల ప్రధానకార్యదర్శి వేల్పుల వెంకటస్వామి, వింజపల్లి మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్, నాయకులు బండెల బాలకిషన్, మీడియా ఇంచార్జి అబ్దుల్ రఫీ వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు అండ ముఖ్యమంత్రి సహాయ నిధి

**వెల్దుర్తి జూన్ 28 (జనం సాక్షి)**

వెల్దుర్తి మండలం జలాల్పూర్ గ్రామానికి చెందిన గాయత్రి గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా నిమ్స్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న తరుణంలో 60 వేల రూపాయల సీఎం సహాయ నిధిని చెక్కు రూపంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందించారు. సీఎం సహాయనిధి పేదవారికి ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి, జగ్గశంకర్ గౌడ్ ,వేణుగోపాల్ రెడ్డి, తలారి మల్లేశం, నరసింహారెడ్డి పాల్గొన్నారు

# డీఈఓ ఆఫీస్‌ని ముట్టడించిన ఏబీవీపీ నాయకులు

**సిద్దిపేట జూన్ 28 (జనం సాక్షి)**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో ఈరోజు రాష్ట్ర శాఖ పిలుపు మేరకు డీఈఓ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిద్దిపేట జిల్లా కన్వీనర్ లిబీరకాయల వివేక్ వర్ధన్‌లి మాట్లాడుతూ "తెలంగాణ వచ్చి పది ఏళ్లు గడిచిన కాలంలో పార్టీలు మారినాయి గాని విద్యార్థులు బతుకులు మారలేదు. పేద విద్యార్థులకు కార్పొరేట్ బడిలోకి పోలేక గవర్నమెంట్ బడికి వెళ్తే కనీసం ఉండాల్సిన మౌలిక వసతులు కూడా ఉండడం లేదు. పిల్లలు ఉండే బడిలో పందులు కుక్కలు వస్తున్నాయి. తినే ఆహారం కూడా విషంగా మారి ఫుడ్ పాయిజన్‌కు గురవుతున్నారు. ప్రభుత్వ బడిలో ఇలా ఉన్నాయని ప్రైవేట్ బడికి వెళ్తే బుక్స్, ఫీజులు, యూనిఫాం అని విచ్చలవిడిగా అమ్ముతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక నిరుపేదం కుటుంబం విద్యార్థులు ఎలా



చదువుతుంటారు. ప్రభుత్వ బడికి వెళితే ఆరోగ్యం పాడైతుంది. ప్రైవేట్ బడికి వెళ్తే ఇష్టమున్నట్టు దోచుకుంటున్నారు. ఇలా ప్రైవేట్ పాఠశాలలో యూనిఫామ్ బుక్స్ వాళ్లకి ఇష్టం ఉన్న రేట్లకు అమ్ముతున్నారని స్థానిక డీఈఓకి తెలియజేస్తే స్థానిక డీఈవో ఒక చేతితో తాళం వేసినట్టు వేసి ఇంకో చేయితో లంచం తీసుకొని వదిలేస్తున్నారు. స్థానిక డీఈఓకి నెలకి ఇచ్చే గవర్నమెంట్ జీతం కంటే కార్పొరేట్ విద్యాసంస్థల లంచం ఎక్కువ వస్తుంది ఇలాంటి డీఈవోలు ఇలాంటి గవర్నమెంట్ ఉన్నన్ని రోజులు విద్యార్థులకి న్యాయం జరగద ఇలాగే మీ మీయొక్క నిరంకుశ పాలన కొనసాగిస్తే ఏబీవీపీ రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తాం అని హెచ్చరిస్తున్నాం .గత ప్రభుత్వం లో ఇలాగే సోమరిబోతు పాలన కొనసాగిస్తే కథనబేరి అనే కార్యక్రమం టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టింది. ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా విద్యార్థులకు న్యాయం దొరకకపోతే ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా బొంద పెట్టడానికి ఏబీవీపీ ముందుంటుంది అని తెలియజేయడం జరిగింది. అనంతరం అడిషనల్ డిఈఓ వెంకటరెడ్డి మెమొరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిత్య,పవన్, నగర కార్యదర్శి పర్షరాం, రాజేష్, రాజు, మహేందర్, చందు, నవీన్, ఫనిందర్, అభినయ్, సంతోష్, భాను, రాకేష్, సంజయ్, శంకర్, ప్రణయ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎంజెపి ప్రజా భవన్‌లో సందడి

**పెబ్బేరు జూన్ 28 (జనం సాక్షి)**

హైదరాబాద్ మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డికి పలువురు నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి పూలమాల శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి ఆయురారోగ్యాలతో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు నిష్కలమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఎంజెపి ప్రజా భవన్‌లో చిన్నారెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా సందడి నెలకొంది. స్థానికులు సామాజికవేత మురళీధర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



## వర్షం కోసం గ్రామ దేవతలకు పూజలు

**ఝరాసంగం, 28 (జనం సాక్షి):**

మండల పరిధిలోని మాచూనూర్ గ్రామంలో శుక్రవారం గ్రామస్తులు వర్షాలు కురువాలని గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామం శివారులోని రామేశ్వర ఆలయంలో అభిషేక కార్యక్రమాలను చేసి లింగాన్ని జలంతో అభిషేకం చేసి పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన కూడళ్ల నుంచి డప్పు చప్పుల్లతో మహిళలు ఆలయాల వద్దకు వెళ్ళి పూజలు చేసి నైవేద్యాలు సమర్పించుకున్నారు. ఆలయ ఆవరణలో అన్నధాన కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అంజన్న, గుండప్ప, సంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ కృషితో మనోహరాబాద్‌ను ఉత్తమ మండలంగా తీర్చిదిద్దుతాం

**తూప్రాన్ జూన్ 28 (జనం సాక్షి):**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి వల్ల తూప్రాన్ మండలం నుండి మనోహరాబాద్ మండలం కొత్తగా ఏర్పాటు అవడంతో కరోనా పరిస్థితిలను ఎదుర్కొని మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దానని మనోహర బాద్ ఎంపీపీ పురం నవనీత రవి అన్నారు. మనోహరాబాద్ మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. ఐదు సంవత్సరాల పరిపాలనలో నూతల మండలం ఏర్పాటైనప్పటికీ తాము అధికారులు ప్రజాప్రతినిధులు సహాయ సహకారాలతో ఉత్తమ మండలంగా అవార్డు అందుకున్న అని దీనికి అధికారులు ప్రజాప్రతినిధుల కృషి ఉందని అన్నారు. నూతన మండలంగా ఏర్పడగానే రెండు సంవత్సరాలు కరోనా వల్ల అభివృద్ధి వెనుకడుగు వేసినప్పటికీ మండల ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని కరుణ కాలంలో ప్రజలను ఆర్థిక ఇబ్బందులతో ఉన్న వారిని ఆదుకున్నామన్నారు మండలంలో ప్రాథమిక



ఆరోగ్య కేంద్రం ఐఓసీ భవనం తహసిల్దార్ కార్యాలయం ఎంపీపీ కార్యాలయం పోలీస్ స్టేషన్ అంటే భవనాలు ఏర్పాటుకు కృషి చేశానని అన్నారు. తాము ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేకపోయారని నిధులు కొరత వల్ల కూడా అభివృద్ధి ఆటంకం ఏర్పడినప్పటికీ సాధ్యమైనంత వరకు ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేశామని అన్నారు అధికారులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు సహకారంతో ఆదర్శ మండలముగా తీర్చిదిద్దానని అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసీ ఎంపీపీ విట్టల్ రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి, తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీలు అధికారులు తదితరులు హాజరయ్యారు.



## ఉద్యోగ విరమణ పొందిన ఈవోపీఆర్డికి ఘనంగా సన్మానం

**పెబ్బేరు జూన్ 28 (జనం సాక్షి)**

నంద్యాల జిల్లా గడ్డివేముల ఎంపీడీవో కార్యాలయంలో ఈవోపీఆర్డిగా పనిచేసి పదవీ విరమణ పొందుతున్న ఎస్. ఏ ఖాలిక్‌ను శుక్రవారం వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ డైరెక్టర్ రాములు తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. వనపర్తి జిల్లా పెబ్బేరు ఎంపీడీవో కార్యాలయంలో ఈవో పీఆర్డీగా, చేసిన సేవలు మరువలేనివని, గుర్తు చేశారు. అంకితభావంతో పని చేసి అందరి మన్నలను పొందారని, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని వారు కోరారు.



## ఘనంగా డా. జిల్లెల చిన్నారెడ్డి జన్మదిన వేడుకలు

**శ్రీరంగాపూర్ జూన్ 28 (జనం సాక్షి)**

శ్రీ రంగాపురం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శ్రీ రంగాపురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాములు యాదవ్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కుమ్మరి గోవింద్ గారి ఆధ్వర్యంలో డా. జిల్లెల చిన్నారెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నీ అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ రంగాపురం జెడ్పీటీసీ మరియు డీసీసీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ చిన్నారెడ్డి అంటే మంచికి మారుపేరు అని అన్నారు. వారి జన్మదినం సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు విష్ణు, రామచంద్రి,మండల కాంగ్రెస్ నాయకులు బహుజన రమేష్, రామరాజు, ఈశ్వరయ్య, తిరుపతయ్య కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీవ ఎరువులతో అధిక దిగుబడి సాధ్యం



**తూప్రాన్ జూన్ 28( జనం సాక్షి):**

రైతులు తమ పంట పొలాలలో రసాయనిక ఎరువులను వాడకం తగ్గించి జీవ ఎరువులను వాడాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రవికుమార్ తెలిపారు. పొలంలోని మండలంలోని మల్కాపూర్ గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ఆయన పాల్గొని ప్రసంగించారు. జీవ ఎరువులు వాడడం వలన భూమి సారం తగ్గదని పంటలు అధికంగా పండుతాయని అధిక దిగుబడి వస్తుందని అన్నారు. జీవ ఎరువుల రైతులు తమకు తాముగా తయారు చేసుకోవచ్చని రసాయన ఎరువులతో రైతులకు అధిక డబ్బులు వృధా అవుతాయని అన్నారు. జీవన ఎరువుల ప్రాముఖ్యత, భూమిలో సేంద్రియ కర్బనం పెంపొందించడంపై, సేంద్రియ వ్యవసాయం పైన వివరంగా తెలిపినారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ మాట్లాడుతూ పచ్చి రొట్టె ఎరువుల ప్రాముఖ్యత పంటల్లో అధిక దిగుబడి సాధించడానికి అన్ని రకాల మెలకువలను రైతు సోదరులకు తెలియజేశారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి నరసయ్య మాట్లాడుతూ డ్రిప్పు స్ప్రింక్లర్‌లు, కూరగాయ నారు సబ్సిడీపై ఉన్నాయని అవసరమున్న రైతులు తమను సంప్రదించాలని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికార గంగమల్లు మాట్లాడుతూ మండలంలోని పంటల గురించి వివరించి కావాల్సిన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు గౌడ్ఏఈఓ సింధు, ఉద్యాన శాఖ అధికారి రచన, ఏఈఓ సంతోష్ కుమార్, గ్రామ కార్యదర్శి అరుణ, రైతులు పాల్గొన్నారు.



## భారతర్న పివి. నరసింహారావుకి ఘన నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

**నాగర్ కర్నూల్ ఆర్సీ జూన్ 28(జనంసాక్షి):**

నాగర్ కర్నూల్ శుక్రవారం ఉదయం భారతదేశం మాజీ ప్రధానమంత్రి భారతరత్న దివంగత పి.వి.నర్సింహారావు జయంతి సందర్భంగ నాగర్ కర్నూల్ హౌసింగ్ బోర్డ్ వద్ద వారి విగ్రహం వద్ద ఘన నివాళులర్పిస్తున్న భారతీయజనతాపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్ల రాజవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని పీవీకి నివాళులర్పించిన మంత్రి జూపల్లి

**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో,జూన్ 28(జనంసాక్షి):**

మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 103వ జయంతి సందర్భంగా కొల్లాపూర్ క్యాంప్ కార్యాలయంలో పీవీ చిత్రపటానికి ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీవీ చేసిన సేవలను స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ దేశాన్ని ప్రగతి పథంలో నడపడంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు, చేసిన సేవలను భారత జాతి ఎప్పటికీ మర్చిపోదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## పీవీ నరసింహారావు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

**నాగర్ కర్నూల్ ఆర్సీ జూన్ 28(జనంసాక్షి):**

తొలి తెలుగు ప్రధాని, గొప్ప ఆర్థిక సంస్కరణ వేత్త, తెలంగాణ ముద్దు బిడ్డ, బహుభాషావేత్త పీ.వీ. నరసింహారావు జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆ మహనీయుడి విగ్రహానికి పులమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి పరామర్శ

**శ్రీరంగాపూర్ 28 (జనం సాక్షి)**

శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగరాల 3వ సెంటర్ కి చెందిన పెంటయ్య అనే వ్యక్తి నిన్న సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. నాగరాల కాంగ్రెస్ నాయకులు ద్వారా విషయం తెలుసుకున్న శ్రీరంగాపురం జడ్పిటిసి మరియు డిసిసి అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ వారి ఇంటికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లపుడూ అండగా ఉంటుంది అని హామీ ఇచ్చారు. వారితో పాటు శ్రీరంగాపూర్ మండలం కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి శివ నారాయణ,కాంగ్రెస్ నాయకులు బహుజన రమేష్,ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి

### బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కె. రామకృష్ణ

నాగర్ కర్నూల్ ఆర్సీ జూన్ 28(జనంసాక్షి):

నాగర్ కర్నూల్ శుక్రవారం నాడు బి.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో డిఐఓకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కె .రామకృష్ణ మాట్లాడుతూ, చాలామంది నిరుపేద, మధ్యతరగతి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే విద్యనభ్యసిస్తా ఉన్నారు. కాబట్టి ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల చొరవ తీసుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి అని అన్నారు. గత ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తామని చెప్పి పూర్తిగా విఫలమైంది. కాబట్టి ప్రభుత్వ జూనియర్ కళాశా లలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఆలోచించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తే ఎంతోమంది బడుగు, బలహీన, వెనుకబడిన తరగతుల వర్గాలకు చెందిన విద్యార్థులకు కొంతవరకు మెరుగుపడుతుందని అన్నారు. చాలామంది విద్యార్థులకు నెలలో బస్సు పాస్ కట్టుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు. మరోవైపు పేదరికం పెరిగిపోయి, మరోవైపు నిత్యవసర సరుకుల ధరలు పెరిగి రోజువారి జీవితం గడపడానికి చాలా అవస్థలు పడుతూ విద్యనభ్యసిస్తున్నారు. మరి కొంతమంది విద్యార్థులు పదవ తరగతి మంచి మార్కులతో ఉత్తీర్ణత శాతాన్నిపొందినప్పటికీ ఆర్థిక ఇబ్బందులతో, ఆర్థిక సమస్యలు పెరగడం వలన ఇంటర్మీడియట్ చదవకుండా ఏదో ఒకటి వృత్తిని ఎంచుకొని వివిధ రకాల ఉపాధిలలో చాలీచాలని జీతాలతో దౌర్భాగ్యమైన పరిస్థితిలో జీవితాన్ని గడుపుతున్నారు. కాబట్టి పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం విద్యార్థుల పట్ల ఆలోచించి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తే ఎంతోమంది పేద విద్యార్థులకు కొంతవరకు ఉపశమనం పొందవచ్చని అన్నారు. కాబట్టి తక్షణమే




ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలను విచారించి, అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పడిన సమస్యల పట్ల విచారించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. అనంతరం డిఐఓ వెంకటరమణ మాట్లాడుతూ, తక్షణమే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తారని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ నాయకులు చందు, గణేష్, అరుణ్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ జి.చిన్నారెడ్డి జన్మదిన వేడుకలు

**పెబ్బేరు జూన్ 28 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణ పరిధిలోని సుభాష్ చౌరస్తాలో పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి ఆయురారోగ్యాలతో పాటు ఉన్నత పదవులు అధిరోహించి రాష్ట్రానికి దేశానికి సేవలందించాలని ఆకాంక్షించారు ,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, మండల అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ గొని కోదండరామిరెడ్డి కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు.అనంతరం బాణసంచా కాల్చి పార్టీ శ్రేణులు



సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాంపురం సహదేవుడు ముదిరాజ్, మాజీ ఎంపీటిసి సభ్యులు మన్యం తోమాలపల్లి కృపాకర్ రెడ్డి మున్సిపల్, కో ఆప్షన్ సభ్యులు ఎండి మస్తాక్, వడ్డేఅంజి, ఆశాన్న నాయుడు, ఈశ్వర్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి, వల్లపు రెడ్డి రణధీర్ రెడ్డి,విజయసింహారెడ్డి, కిసాన్ సెల్ హరిబాబు, మహేశ్వర్ రెడ్డి, బున్యదిపురం దేవన్న గౌడ్, బుచ్చన్న యాదవ్ కృష్ణయ్య,నిజాం, తిప్పాయిపల్లి ఎల్లస్వామి నవీణ్ గౌడ్, బున్యదిపురం నరేందర్ విజయ్ గౌడు, మాజీ వార్డ్ పబ్బా విజయవర్ధన్ గౌడ్, రంగాపురం గోవిందు, అయ్యవారిపల్లి ఆనంద్ సాగర్, ఆశాన నాయుడు, బిసి సెల్ అధ్యక్షులు వెంకటరత్నం నాయుడు, ఆనంద్ సాగర్, తోమలపల్లి రమేష్, ఆరిఫ్, మజీద్, షెరిప్, ఎస్టి సెల్ రాజ్ నాయక్, రాజు రెడ్డి నాగరాజు గౌడ్, టైలర్ రాజు గౌడ్, రాము, గంధం అంజి, పి అనీల్, నరేష్, గోపాల్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ అనసూయమ్మ దశదిన కర్మలో పాల్గొన్న నిరంజన్ రెడ్డి



**వనపర్తి, జూన్ 28 (జనం సాక్షి):**

ఇటీవల మృతి చెందిన తాటిపాముల మాజీ సర్పంచ్ అనసూయమ్మ దశదిన కర్మలో మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. అనసూయమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె కుమారుడైన వనపర్తి సాహితీ వేదిక అద్యక్షుడు పలుస శంకర్ గౌడ్ ను పరామర్శించారు. అనంతరం శ్రీరంగాపురం మండలం నాగరాల గ్రామం బీఆర్ఎస్ కార్యకర్త పెంటయ్య మరణించిన విషయం తెలుసుకున్న నిరంజన్ రెడ్డి ఆ గ్రామానికి చేరుకొని పార్థివ దేహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. నిరంజన్ రెడ్డి వెంట జెడ్పీ వైస్ చైర్మెన్ వామన్ గౌడ్, బీఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు గట్టు యాదవ్, నందిమల్ల అశోక్, జగన్నాథ్ నాయుడు, వెంకటస్వామి, పృథ్వి రాజ్,నిర్మలా రాధాకృష్ణ,సత్యం యాదవ్, గౌడ్ నాయక్, దేవర్లా నరసింహ, మర్రికుంట శ్రీను, చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.



## సంస్కరణలకు ఆద్యుడు పీవీ నర్సింహారావు

### బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్

**వనపర్తి, జూన్ 28(జనం సాక్షి):**

భారత మాజీ ప్రధానమంత్రి పీవీ నర్సింహారావు పరిపాలనా పరమైన సంస్కరణలకు ఆద్యుడని బీఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు గట్టుయాదవ్ కొనియాడారు. శుక్రవారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని పీవీ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా పీవీ నర్సింహారావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గట్టు యాదవ్ మాట్లాడుతూ తగిన మెజార్టీ లేకున్నప్పటికీ ఐదేళ్ళపాటు కేంద్రంలో ప్రభుత్వాన్ని నడిపిన అపర చాణక్యుడని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్,వనపర్తి బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావు సునీల్ వాల్మీకి, కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, కంచె.రవి నాయకులు ఉంగ్లమ్ తిరుమల్, స్టార్ రహీమ్, యువత అధ్యక్షులు సూర్యవంశము గిరి, చిట్యాల రాము, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలి

### ఏఐఎస్ఎఫ్ డిమాండ్

**గద్వాల నడిగడ్డ, జూన్ 28 (జనం సాక్షి)**

విచ్చలవిడిగా ప్రవేట్ పాఠశాలలు ఫీజులు, పుస్తకాల దందాలు చేస్తున్న డిఇఓ, జిల్లా విధ్యాశాఖ అధికారులు కీలుబొమ్మగా మారారాని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్ ఆరోపించారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని డిఈఓ ఆఫీస్ ముందు నిరసన తెలిపి వినతి పత్రం సమర్పించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్న ప్రవేట్ పాఠశాలలు అడ్డు అదుపు లేకుండా విద్యార్థుల దగ్గర నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని, పుస్తకాల దందాలు చేస్తున్నాయని, సరైన అనుమతులు లేకుండా బహిరంగ ఫీజుల దోపిడీ చేస్తున్నాయని దీనిపై విద్యాశాఖ అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని అల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ డిఈఓ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి హనుమేష్, కాశీం, వెంకటేష్, నరేష్, ఉరుకుందు, నరేంద్ర తదితర నాయకులు పాల్గొన్నారు.



## ధరూర్, కెటి దొడ్డి, గట్టు పోలీస్ స్టేషన్‌లను సందర్శించిన జిల్లా ఎస్పీ

**గద్వాల నడిగడ్డ, జూన్ 28 (జనం సాక్షి)**

విజిటింగ్‌లో భాగంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ధరూర్, కెటి.దొడ్డి, గట్టు పోలీస్ స్టేషన్‌లను సందర్శించి స్టేషన్‌ల పరిసరాలను, సిబ్బంది నిర్వహించే విధులను పరిశీలించారు. అందులో భాగంగానే స్టేషన్‌ల పరిసరాలను పరిశీలించి 5ఎస్‌లో బాగంగా ఎవరి పరిదిలోని వారు వారికి కేటాయించిన ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. సిబ్బందితో మాట్లాడుతూ ఆయా పోలీస్ స్టేషన్‌లకు రోజుకు ఎన్ని పిర్యాదులు వస్తున్నాయి, ఎన్నీ కేసులు నమోదు అవుతున్నాయి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శనలో ఆయా పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు విజయ కుమార్, శ్రీనివాస రావు, మల్లేష్ పాల్గొన్నారు.

## ఆర్థోపెడిక్ హెల్త్ క్యాంపు విజయవంతం 200 వందల మంది పేషెంట్లకు వైద్య పరీక్షలు మందులు ఉచితం

**మానవపాడు, జూన్ 28 (జనం సాక్షి)**



జోగులాంబ గద్వాల జిల్లా, ఉండ వెల్లి మండల పరిధి లోని మెన్నిపాడు గ్రామంలో.. ఎస్బిఐ సంజీ వని, భవిష్య భారత్ స్వ చ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత ఆర్థోపెడిక్ హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో 200 మంది పేషె ంట్లకు, వైద్య పరీక్షలు అలాగే ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మనాన్, భ విష్య భారత్ స్వచ్ఛంద సంస్థల మేనేజర్ నాగరాజు, ఫార్మసిస్టు తస్లిమా, ల్యాబ్ టెక్నీషియన్ రామచంద్ర నాయుడు, ఎంఎ ంయు ఆపరేటర్ షబ్బీర్, మానవపాడు పిహెచ్సి సూపర్వైజర్ చంద్రన్న, మేన్నిపాడు ఆశలు, పంచాయతీ సెక్రెటరీ రజియా బేగం తదితరులు పాల్గొన్నారు.

# నూతన చట్టాలను రద్దు చేయాలి

- **వనపర్తి జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సి మోహన్ యాదవ్**
- **నూతన చట్టాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు నిరసన**

**వనపర్తి బ్యూరో జూన్28 (జనంసాక్షి)**

నూతన చట్టాలను రద్దు చేయాలని, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.నాగేశ్వర్, వనపర్తి జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సి మోహన్ యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కోర్టు భవనాల సముదాయం వద్ద న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసన తెలిపారు, నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఏకపక్ష నిర్ణయాలతో కేంద్ర ప్రభుత్వం నూతన చట్టాలను తీసుకొచ్చిందని విమర్శించారు. న్యాయ కోవిదులు, న్యాయవాదులు, మేధావులు, విద్యావంతులు, ప్రజాసంఘాల ప్రతినిధులు వంటి నిపుణులతో చర్చించకుండానే నూతన చట్టాలు తీసుకురావడం దురదృష్టకరమ న్నారు. గ్రామపంచాయతీ మొదలుకొని పార్లమెంటు వరకు ఉండే సభల్లో తీర్మానాలు తీసుకోలేదని విమర్శించారు. చట్టాలు తీసుకురావడంలో ప్రతిపక్షాలు విస్మరించడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టాలతో ప్రజలకు పలు ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందన్నారు రూపొందించిన చట్టాలను తక్షణమే రద్దుచేసి పాత చట్టాలనే అమలు చేయాలని



డిమాండ్ చేశారు. న్యాయవాదుల సంఘం ప్రతినిధులు, న్యాయవాదులు పురుషోత్తం ఎం ఆంజనేయులు ఎండి షాకీర్ హుస్సేన్, చిరంజీవి, డి కృష్ణయ్య,,శంకర్, ప్రవీణ్, నరేందర్, బి శ్రీనివాసులు, రియాజ్ అహ్మద్, అనంతరాజ్, రఘు, తిరుపతయ్య, ఆంజనేయులు, శ్రీనాథ్, రాజు,భరత్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శాశ్వత వైద్యులను నియమించాలి

### తెలంగాణ దండోరా వ్యవస్థాపకులు మీసాల రాము మాదిగ

**వీపనగండ్ల జూన్ 28 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రానికి శుక్రవారం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఉదయం ఎనిమిది గంటలకు వివిధ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేయడానికి రావడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ దండోరా వ్యవస్థాపకులు మీసాల రాము మాదిగ కలెక్టర్ ను కలిసి గ్రామంలోని వివిధ సమస్యల గురించి విన్నవించారు. 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రంలో శాశ్వతమైన వైద్యులు



లేరు అని అందుకే రాత్రి సమయంలో అనుకోని ఆరోగ్య సంఘటనలు జరిగినప్పుడు వైద్యులు లేకపోవడంతో రోగులు ఇబ్బంది పడవలసి వస్తుందని అందుకే శాశ్వత వైద్యులను ఇక్కడే ఉండే విధంగా నియమించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వీపనగండ్ల మండల కేంద్రంలో చదువుకోవడానికి వచ్చే చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులు సుమారుగా 250 మంది విద్యార్థులకు బస్సు రవాణా సౌకర్యం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. విద్యార్థుల కోసం మరియు అవసరాల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే ప్రజల కోసం వెంటనే బస్సు సౌకర్యం కల్పించే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పలు సమస్యలను ఓపికతో విన్న కలెక్టర్ సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు.

## సెంట్రల్ యూనివర్సిటీలో పాలెం డిగ్రీ విద్యార్థులకు 6వ,20 వ ర్యాంకులు

**బిజినేపల్లి జూన్ 28 (జనం సాక్షి)**

మండలం లోనిపాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బిఏ(ఎల్)తెలుగు చదివిన విద్యార్థులకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎంఏ తెలుగులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఉత్తమ ర్యాంక్‌లు వరించాయి. జి. రంజిత్ కు 6వ ర్యాంక్ పడకండ్ల లీలావీర బ్రహ్మానందశర్మకు 20వ ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యారాణి మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీలో అత్యుత్తమ ర్యాంకులు సాధించినందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు.ప్రతీ సంవత్సరం మా కళాశాల నుండి రాష్ట్ర,జాతీయ స్థాయి లో ఉత్తమ ర్యాంకులు పొందుతున్నారని తెలిపారు. విద్యార్థులు సాధిస్తున్న ర్యాంక్‌ల వెనుక మా అధ్యాపకుల చొరవ, కృషి, ప్రోత్సాహం నిరంతరం ఉన్నదని తెలిపారు.మా కళాశాలలో చక్కటి వాతావరణం, విద్యార్థులకు చదువుకోవడానికి కొన్ని వేల పుస్తకాలు కలిగిన గ్రంథాలయం, విద్యార్థులకు అన్నిరకాల మౌళిక వసతులు ఉన్నాయని అన్నారు. కావున జిల్లా





పరిధిలోని విద్యార్థులు మా కళాశాలలో అడ్మిషన్ పొందీ అన్నీ అవకాశాల వినియోగించుకోవాలని కోరారు.

# ఘనంగా పీవీ జయంతి వేడుకలు




**మక్తల్ జూన్ 28 (జనంసాక్షి)**

దివంగత మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు జయంతి వేడుకలను మక్తల్ లో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మఖ్తల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పీవీ జయంతి వేడుకల్లో పీవీ నరసింహారావు చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్థితప్రజ్ఞుడు, బహుభాషా కోవిదుడు, నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి, భారతదేశ ఆర్థిక సంస్కరణలను, బడుగు బలహీన అట్టడుగు ప్రజల కొరకు ఆహర్నిశలు వారి అభివృద్ధి కొరకు పాటుపడిన మహా నాయకుడు పీవీ నరసింహారావు అని కొనియాడారు. తెలంగాణ ప్రాంతం బిడ్డ, తెలంగాణ నుండి భారతదేశం ప్రధానమంత్రి అయినా ఏకైక నాయకుడన్నారు. ఇలాంటి మహానాయకుని ఆశయ సాధనలో కార్యకర్తలు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బి .చంద్రకాంత్ గౌడ్, బి.గణేష్ కుమార్, కట్ట సురేష్ కుమార్ గుప్తా, గొల్లపల్లి నారాయణ, ఏ. రవికుమార్, కట్ట వెంకటేష్, మందుల నరేందర్, బోయ వెంకటేష్, కుస్సీ నాగేందర్, కావలి తాయప్ప, అనుగొండ మాజీ సర్పంచ్ గడ్డం రమేష్, హనుమంతు, మాలికట్టే రాములు, శ్రీను, కావాలి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## సమయపాలన పాటించని వైద్యులు

### కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన వివిధ ప్రజాసంఘాల నాయకులు

**వీపనగండ్ల జూన్ 28 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం మండల కేంద్రంలోని సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి తనిఖీ చేశారు. గ్రామంలో ఉన్న 30 పడగల సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు సమయపాలన పాటించడం లేదని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఉదయం 11 గంటలకు విధులకు వచ్చి మరల మధ్యాహ్నం రెండు గంటలకి వెళుతున్నారని ప్రజాసంఘాల నాయకులు ప్రజలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనితో ఆసుపత్రికి వచ్చే రోగులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వీరికి ఏఎన్ఎం మరియు స్టాఫ్ నర్సులు వైద్యం చేసి పంపిస్తున్నారని ఆరోపించారు. తనిఖీ సమయంలో ఆస్పత్రిలో స్టాఫ్ నర్స్ మాత్రమే ఉండడంతో ఆసుపత్రిలో ఎంతమంది వైద్యులు ఉన్నారని? వైద్యులు ఎప్పుడు వస్తున్నారని? అదేవిధంగా రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకొని రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, మండల ప్రత్యేక అధికారి లక్ష్మప్ప, డిపిఆర్ఓ సీతారాం నాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ తేజ నాయక్, తాసిల్దార్ కృష్ణమూర్తి ఆర్ఐ కురుమూర్తి ఏపీఓ శేఖర్ గౌడ్, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు. కలెక్టర్‌ను అదనపు కలెక్టర్‌ను ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి శాలువాతో సత్కరించారు.



## ఎంఈఓ రాజు పదవి విరమణ వేడుకల్లో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**మానవపాడు, జూన్28 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా, ఇటిక్యాల మండలం ధర్మవరం గ్రామంలో.. ప్రధానోపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తూ.. మండల విద్యాధికారిగా రాజు పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా శుక్రవారం సన్మాన కార్యక్రమానికి ఉండవెల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2006-07 పూర్వపు పదవ తరగతి విద్యార్థులు కిరణ్, అశోక్, సురేంద్ర, వంశీధర్ రెడ్డి, మునిశేఖర్, నాగరాజు, ఇదుర్ భాష, విశ్వేశ్వరరావు, వరలక్ష్మి, పాల్గొని పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా అలాగే పూర్వపు ఉపాధ్యాయులు మాథ్స్ టీచర్ క్రిస్టచారి, జీవశాస్త్రం శ్రీలక్ష్మి, వెంకట్ నాయుడుని మర్యాదపూర్వకంగా పలకరించి వారితో జ్ఞాపకార్థంగా ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థులను ఉపాధ్యాయులు ఎవరెవరు ఏం చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నత స్థానానికి చేరుకోవడానికి కష్టపడి ముందుకు రావాలని తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని.. సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని. ప్రభుత్వ స్కూళ్లకు మీ వంతు సహాయ సహకారాలు అందించాలని మరికొన్ని సూచనలు చేసి అభినందించారు.

# విద్యారంగాన్ని గాలికి వదిలేసిన రాష్ట్ర ప్రభుత్వం

### ఏబీవీపీ పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని శుక్రవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో విద్యార్థులు డీఈవో కార్యాలయాన్ని ముట్టడించారు. విద్యార్థులు భారీ ర్యాలీగా వెళ్లి డీఈవో కార్యాలయం ముందు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్ మాట్లాడుతూ పాలమూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేవని, విద్యార్థులకు ఇంకా పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు, దుస్తులు ప్రభుత్వం అందించలేదని ఆరోపించారు. విద్యా శాఖ మంత్రి ఉంటే విద్యారంగ సమస్యలు త్వరగా పరిష్కరించబడుతాయని, అని రాష్ట్రం ప్రభుత్వం



మాత్రం విద్యాశాఖ మంత్రిని నియమించకుండా తాత్సారం చేస్తూ విద్యాశాఖలో సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. పాలమూరు జిల్లాలోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , అనేక పాటశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉండటం కారణంగా పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు విద్యార్థులు నోచుకోలేక పోతున్నారన్నారు. ఈ విషయాలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం శోతినియమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్లు మరియు స్కావేంజర్లు లేక అనేక పాఠశాలల్లో విద్యార్థులే అంటెండర్లు, స్కావేంజర్లుగా మారిన పరిస్థితులు గత విద్యాసంవత్సరం పాఠశాలల్లో చూసామని , ఈ విద్యా సంవత్సరంలో అయిన అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంతే కాకుండా పాలమూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు విద్య సంస్థలు ప్రభుత్వ నిబంధనలను విరుద్ధంగా కేవలం డబ్బు సంపాదనే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నాయన్నారు. విద్యార్థుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేనిచో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ విభాగ్ సంఘటన మంత్రి నవేంద్ర, జిల్లా సంఘటన మంత్రి మల్లికార్జున్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివ, అరవింద్, అక్షయ, కార్తీక్, వరుణ్, శివ సాగర్, మనీ, కృష్ణ, పవన్, ఠాగూర్, ఆకాష్, శ్రీనాద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సిజేరియన్ ప్రసవాలపై కలెక్టర్ సీరియస్

**వనపర్తి బ్యూరో జూన్28 (జనంసాక్షి)**

వనపర్తి జిల్లాలో సీజేరియన్ ద్వారా ప్రసవాలు అధికంగా జరుగుతున్నాయని దీనిని నివారించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య శాఖ అధికారులు, డాక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నమోదు అవుతున్న ట్రెయిమిస్టర్ లు, అనీమియా కేసులు, ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్లో జరుగుచున్న ప్రసవాలు, సీజనల్ వ్యాధుల పై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, సీజేరియన్ కాకుండా సాధారణ ప్రసవాలు ఎక్కువగా జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో 54 శాతం ప్రసవాలు జరుగుతున్నాయని అందులో 75 శాతం సీజేరియాన్ ద్వారా ప్రసవాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్ ఆసుపత్రులను క్రమం తప్పకుండా సందర్శించి సుజేరియన్ కేసుల పై ఆరా తీయాలన్నారు. అవసరం లేకున్నా సిజేరియన్ చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ట్రైమిస్టర్ నమోదు ప్రక్రియ సజావుగా జరగాలని గర్భిణీలకు సుఖ ప్రసవం జరిగే వరకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వ్యాప్తి చెందకుండా దోమల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని



సూచించారు. 2021 నుండి ఇప్పటి వరకు జిల్లాలో నమోదు అయిన డెంగ్యూ కేసుల వివరాలు నివేదిక రూపంలో ఇవ్వాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. జయచంద్ర మోహన్, మెడికల్ ఆఫీసర్లు, ప్రోగ్రాం ఆసర్లు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు గనుల వేలం పాట వెంటనే ఆపాలి

### సిపిఎం పార్టీ కొల్లాపూర్ మండల కార్యదర్శి బి.శివ వర్మ

**వీపనగండ్ల, జూన్ 28 (జనం సాక్షి).**

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా శ్రావణ పల్లి బొగ్గు బ్లాక్ వేలం పాట ను ఆపాలని ఎన్టీఆర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బి శివ వర్మ మాట్లాడుతూ..కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత బొగ్గు గనులను తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేయాలని పూనుకోవడం సరైన నిర్ణయం కాదని వారన్నారు. ఇప్పటికే గత పది సంవత్సరాల నుండి బిజెపి ప్రభుత్వం




దేశవ్యాప్తంగా 500 బొగ్గు బ్లాక్ లు ఉంటే ఇప్పటికే 300 బొగ్గు గనుల బ్లాకుల ను ప్రైవేటీకరణ చేయడం జరిగిందని అన్నారు. శ్రావణపల్లి బ్లాకు ను వేలంపాట వేయడం జరిగింది. ఈ వేలం పాటలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొనడం జరిగింది. ఈ గనుల వేలంపాట వేయడాన్ని సిపిఎం పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని అన్నారు. దీనివలన తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. కిషన్ రెడ్డి గనుల శాఖ మంత్రి పదవి చేపట్టిన తర్వాత తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారని విమర్శించారు. కేంద్ర బిజెపి కూటమి ప్రభుత్వం బొగ్గు గనుల వేలం పాటను ఆపకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్, మండల నాయకులు ఎండి సలీం, బి.బాలపీరు, జల్లాపురం సురేందర్, బాలయ్య, కురుమయ్య, సత్తి రెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చిన్నచింత కుంట మండలంలో జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి పర్యటించారు. తొలుత ఎంపిడిఓ కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసి ప్రజాపాలన సేవ కేంద్రం ద్వారా ప్రజా పాలన దరఖాస్తులలో సవరణ తీరును పరిశీలించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి ధరణి పెండింగ్ దరఖాస్తులు పై సమీక్షించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసి వైద్య సేవలు గురించి ప్రజలతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు.



అనంతరం ఆగ్రో రైతు సేవ కేంద్రం-2ను తనిఖీ చేసి విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల స్టాక్ రిజిష్టర్ పరిశీలించారు. విత్తనాలు, ఎరువులు లభ్యత గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. విత్తనాలు, ఎరువుల కొరత లేదన్నారు. తర్వాత కెజిబివిని తనిఖీ చేసి కెజిబిబిలో విద్యార్థినీ లతో మాట్లాడారు. ఆహార నాణ్యత మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

# నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి..

గత పది సంవత్సరాల లో బిఆర్ఎస్ ప్రభుత్వం 19 వేల కోట్ల పెట్టుబడులు తెస్తే, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దావోస్ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 40 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చారని ఆయన స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి మన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి విద్యను అభ్యసించేందుకు విద్యార్థులు అధికంగా వస్తున్నారని, విద్యార్థులు డిగ్రీ పూర్తి చేసినప్పటికీ ఆ డిగ్రీ వల్ల సరియైన ఉపాధి అవకాశాలు లభించడం లేదని ఆయన అన్నారు. ఈ ప్రపంచంలో మారుతున్న కాలానికి సరిపోయే నైపుణ్యాలు మీలో ఉన్నాయని, మీరు ఏ లక్ష్యాలను సాధించాలని అనుకుంటున్నారో ఆ లక్ష్యాలకు అనుగుణంగా మీ నైపుణ్యం అభివృద్ధి చెందకపోగా, నిర్లక్ష్యం చేయబడిందని, కోలుకోలేని విధంగా గత పది సంవత్సరాలుగా మన భావి భారత పౌరుల భవిష్యత్తు సైతం వెనక పడిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో నైపుణ్యాలను మేము అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. విశ్వవిద్యాలయాలు 80 ఆపైన ట్రేడ్ ల్లో శిక్షణ ఇవ్వగలవని అందుకే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ముందుకు వెళు తున్నామని ఆయన చెప్పారు. ఎన్నడూ లేనివిధంగా గత 10 సంవత్సరాల తర్వాత వేల సంఖ్యలో ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి వారి జీవితాలలో ఆనందాన్ని నింపిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనా విధానం చాలా గొప్పగా ఉందని , చరిత్రలో ఎన్నెన్నో లేని విధంగా పాఠశాలల్లో విద్యార్థులకు పాఠశాల ప్రారంభం రోజునే ఉచితంగా పాఠ్యపుస్తకాలు యూనిఫాంల పంపిణీ చేసి విద్యావ్యవస్థలో నిజమైన లక్ష్యం చేరామని గర్వంగా చెప్పగలమన్నారు. అందులో భాగంగానే దక్షిణ భారతదేశంలోనే రెండవ విశ్వవిద్యాలయం పాలమూరు విశ్వవిద్యాలయానికి 100 కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం నుంచి తెచ్చుకున్నామని ఆయన స్పష్టం చేశారు. పాలమూరు విశ్వవిద్యాలయం ఆవరణలో ఇంజనీరింగ్ కళాశాల, లా కళాశాల భవనాలు నిర్మాణాలు చేపట్టి బెంగుళూరు మాదిరిగా పాలమూరు విశ్వవిద్యాలయాన్ని విశ్వవ్యాప్తం చేసి ప్రపంచ పటంలో పాలమూరు జిల్లా ను చూడాలన్నదే తన ఆశయమన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే సెమినార్ లకు సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ బి.సుధాకర్ రెడ్డి, డైరెక్టర్, ఐసిఎస్ఎస్ఆర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, పాలమూరు యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ విజయ్ కుమార్, ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాగలక్ష్మి , కన్వీనర్ సుధాకర్ రెడ్డి, హెచ్ఓడి డాక్టర్ ఉషా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# కడ పనులను వెంటనే ప్రారంభించాలి

మొదటి పేజీ తరువాయి..

శుక్రవారం కొడంగల్ కడ కార్యాలయంలో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులపై వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి నారాయణపేట్, వికారాబాద్ జిల్లాల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు తమ శాఖలకు నిర్దేశించిన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. మంజూరు అయిన పనులకు టెండర్ల ప్రక్రియను వేగవంతం చేసి పనులకు ప్రారంభించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రోడ్ల విస్తరణ, రోడ్ల బలోపేతానికి సంబంధించి పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి శాఖల ఇంజనీయర్లు ప్రత్యేక దృష్టి సారించి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. వివిధ కాలేజీల నిర్మాణం నిమిత్తం భూసేకరణ చేపట్టాలని, భూసేకరణ విషయంలో ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. కొడంగల్ లో ప్రభుత్వ ఆసుపత్రుల భవనాల నిర్మాణాల నమూనాలు, వైద్యుల నియామకానికి ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. మిషన్ భగీరథ కింద ప్రతి ఇంటికి మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నీటి ట్యాంకుల నిర్మాణాలకు, పైపులైన్ల పనులు, అవసరమైన నిధుల నిమిత్తం ప్రతిపాదన పంపాలని కలెక్టర్ తెలిపారు. కడ కింద నియోజకవర్గంలో మంజూరైన చెక్ డ్యాంల నిర్మాణ పనులపై, అటవీ శాఖ భూముల్లో జరుగుతున్న పనులపై కలెక్టర్ సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోడ్ల లో ఎక్కడ కుడా గుంతలు ఉండరాదని, ప్యాచ్ వర్క్ పనులు చేపట్టాలని, ప్రతి వార%శీ% నిర్వహించే సమీక్ష లో ప్రోగ్రెస్ ఉండాలని, కొడంగల్ నియోజకవర్గానికి సంబంధించిన గురుకుల పాఠశాలలు స్థానికంగా ఉండేలా అదేవిధంగా వసతి గృహాల నిర్మాణాలకై స్థల సేకరణ చేపట్టి వివిధ సంక్షేమ శాఖలకు కేటాయించాలని సూచించారు. అనంతరం కొడంగల్ నియోజకవర్గంలోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని ప్రతి వార్డు తిరిగి అక్కడి పరిస్థితులను, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఎంత మంది డాక్టర్లు, అంబులెన్సులు ఎన్ని ఉన్నాయని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి కి వచ్చే పేషెంట్లకు మెరుగైన సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. సమీక్షా సమావేశంలో కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, టీ ఎస్ఈడబ్ల్యూఐడిసి, ట్రైబల్ వెల్ఫేర్, టీఎస్ఎంఐడిసి, మిషన్ భగీరథ ఈ ఈలు, డిసిహెచ్ఎస్ ప్రదీప్, డాక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులు ఎప్పటికీ ప్రజా సేవకులు

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని సాగు చేసిన పంటలను పక్కాగా నమోదు చేయించాలని సాగుచేసిన ప్రతి రైతు ప్రభుత్వం తరపున లబ్ధి పొందేలా చూడాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వం మిషన్ భగీరథ పేరున ప్రజాధనం వృధా చేసింది తప్ప ప్రజలకు తాగునీటి సమస్యలు తీర్చలేదని నేడు నియోజకవర్గంలో కేవలం తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకే 3కోట్ల 60 లక్షలు ప్రత్యేకంగా కేటాయించామని అధికారులు తాగునీటిపరంగా ఉన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారు ,ఇట్టి సమస్యలను పరిష్కరించి రైతులకు అత్యవసరమైన సేవలపట్ల విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. సీజనల్ వ్యాధులపై వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యవేక్షిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సీజనల్ వ్యాధులను సంక్రమించకుండా తగు చర్యలు చేపట్టాలని వైద్యాధికారులకు ఎమ్మెల్యే సూచించారు. పంచాయతీరాజ్ శాఖ పరంగా నియోజకవర్గం లోని అన్ని గ్రామాలపై దృష్టి సారించి గుర్తించి బాగు చేయించాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల్లో పనిచేసే శానిటేషన్ వర్కర్లకు వేతనాలు క్రమం తప్పకుండా అందించాలని ఎక్కడ జాప్యం రాకుండా చూసుకోవాలని ఆయన ఆదేశించారు. పార్టీలకతీతంగా పనిచేసే నియోజకవర్గం ను అన్ని రంగాలలో ముందు ఉంచాలని ఎమ్మెల్యే సూచించారు. పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా ఎంపీటీసీలకు చేపట్టిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని శాలువాలు పూలమాలలతో వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి ఎంపిపి రఘు ప్రసాద్, జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, వైస్ ఎంపీపీ భారతి ఎంపీడీవో సద్గుణ, సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు ప్రజాప్రతిని అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రత్యేక మహాజన సభ సమావేశం

మల్దకల్ జూన్ 28 (జనంసాక్షి)

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము మల్దకల్ వ్యవహారిక విస్తీర్ణంలో గల గౌరవ సంఘ సభ్యులకు రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం రైతుబంధు పథకమునకు సంబంధించిన విధివిధానాలు సహకార సంఘాల రైతు సభ్యుల నుండి సలహాలు సూచనలు తీసుకొనుటకు గాను సమావేశము ఏర్పాటు చేసినట్లు సింగిల్ విండో అధ్యక్షుడు శేషంపల్లి తిమ్మారెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినందు ప్రాథమిక వ్యవసాయ సహకార సమావేశమును సింగిల్ విండో కార్యాలయ ఆవరణములో శనివారం మధ్యాహ్నం 2గంటలకు జిల్లా సహకార అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేక మహాజనసభ సమావేశం జరుగుతుందని ఆయన తెలిపారు. కావున గౌరవ సభ్యులు, డైరెక్టర్లు, రైతు సభ్యులు హాజరు కావాలని ఆయన కోరారు.

## ప్రజల గుండెల్లో మర్రి పేరు చెరపలేవు

మొదటి పేజీ తరువాయి..

కార్యకర్తలు ఎవరు అధైర్యపడోద్దు అని వారికి భరోసా కల్పించారు, 2014 లో తను ఎం ఎల్ ఏ గా వున్నప్పుడు మి కుటుంబ సభ్యుల పేరుతో కాలేజీ నిర్మాణం కోసం భూమి ఇచ్చి ఆ కాలేజీని పేరు పెట్టుకున్నారు, నేను అది తీసివేయ్యలేదు అని గుర్తు చేశారు. తను నాలుగు స్కూల్ కడితే మీరు ఎనిమిది కట్టండి, నేను పెళ్ళిళ్ళు చేస్తే మీరు పెళ్ళిళ్ళు చేయండి, నేను 5 రూపాయలకు భోజనం పెడుతున్న మీరు రూపాయికే భోజనం పెట్టండి మా కుటుంబ సభ్యులము అందరం వచ్చి మీకు సన్మానం చేస్తాం అని అన్నారు అంతే గానీ రాజకీయాలు చేస్తే ఊరుకోను అని అన్నారు. అనంతరం డా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతలు ఆందోళన కారంగా వున్నాయి అని నాగర్ కర్నూల్ జిల్లాలో మరి దారుణంగా ఉన్నాయని అన్నారు. కాలేజ్ కి వెళ్లి కేవలం ఒక ఫోటో తీసుకొని వచ్చిన మర్రి జనార్ధన్ రెడ్డి పిఏ నర్సింహా పై కూడా కక్ష కట్టారని, శ్రీధర్ రెడ్డి హత్య కేసులో ఎలాంటి పురోగతి లేదని, మా కార్య కర్తలపై దాడులు జరుగుతున్నా స్పందిస్తాలేరని అన్నారు. ఈ సమయంలో పార్టీ కార్యకర్తలు అందరం కలసి కట్టుగా కలిసి పోరాడాలని అన్నారు. ఎదిరించేవాడు లేకుంటే బెదిరించేవాడిదే రాజ్యం అవుతుంది అని అన్నారు. ఒక పార్టీలో ఉండి వేరే పార్టీకి పనిచేయొద్దు అని అన్నారు. గత ఎన్నికల్లో ఈ పరిస్థితి వల్లే బి ఆర్ ఎస్ పార్టీ ఓడిపోవడం జరిగింది అని అన్నారు. పార్టీ కార్యకర్త గట్టిగా నిలబడి కొట్లాడాలి అని అన్నారు. అనంతరం స్థానిక సంస్థల ఎం ఎల్ సి నవీన్ రెడ్డి మాట్లాడుతూ తన గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ నాయకత్వానికి ఎంపీటీసీలకు, కౌన్సిలర్లకి, జడ్పీటీసీలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హామీలను అమలు చేసి పేదలను ఆదుకోండి..?

మొదటి పేజీ తరువాయి..

శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వృద్ధులు, దివ్యాంగులకు వెంటనే ఆసరా పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. పాలనపై దృష్టి సారించకుండా కేవలం విపక్ష పార్టీలను భూస్థాపితం చేయడమే లక్ష్యంగా విపక్ష ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకోవడం ఇందుకు నిదర్శనం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేనిచో ఆందోళన చేపడతామన్నారు.

## కిషోర్ బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి..

కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ చేతుల మీదుగా గర్ల్ చైల్డ్ న్యూట్రీషన్ కిట్లను కిషోర బాలికలకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కిశోర బాలికలు పౌష్టికాహారం తప్పకుండా తీసుకోవాలన్నారు. అలాగేఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో కిశోర బాలికలకు 360 కిట్లను అందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. 16 వస్తువులతో కూడిన ఈ కిట్‌లోని ప్రతి వస్తువును ఉపయోగించుకోవాలని సూచించారు. బాలికలు జీవితంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని కె.లలిత కుమారి, డీసీపీ రత్నం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ప్రాధాన్యతనిస్తున్నది కాంగ్రెస్

### తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు

వీపనగండ్ల, జూన్ 28 (జనం సాక్షి).



వీపనగండ్ల మండల కేంద్రంలో శుక్రవారం నాడు తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత మహిళలకు ఇస్తుందని దానిలో భాగంగానే ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం ద్వారా 500 రూపాయలకే సిలిండర్ అందజేయడం జరిగిందని తెలిపారు. అవకతవకలకు మారుపేరైన బిఆర్ఎస్ ప్రభుత్వంలో కార్యకర్తల కుటుంబాలకు గత 30 సంవత్సరాల క్రితం పెళ్లి అయిన వారికి కూడా కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కృష్ణమూర్తి, ఆరే కురుమూర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నక్క విష్ణు, బాల్ రెడ్డి,నారాయణరెడ్డి, రఘునాథ్ రెడ్డి,ఎత్తం కృష్ణయ్య,ఎస్.రవీందర్ రెడ్డి, రామ్ రెడ్డి, చక్రం వెంకటేష్, మీసాల మోహన్, ముదిగొండ గోపి, కావలి మహేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేసిన సేవలే చిరకాలం గుర్తింపు






**నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి**

**శివ్వంపేట జూన్ 28 (జనం సాక్షి):** చేసిన అభివృద్ధి పనులు, సేవా కార్యక్రమాలే మనకు స్థిర స్థాయిలో గుర్తింపునిస్తాయని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అభిప్రాయపడ్డారు. మండల కేంద్రమైన శివంపేట ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశం మందిరంలో శుక్రవారం ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సాధారణ సర్వసభ్య చివరి సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శివంపేట ఎంపీపీగా కల్లూరి హరికృష్ణ రెండు వర్యాయంలు వనిచేయండం జరిగిందని ఆయన పదేళ్ల పాలనలో మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని ఆమె అన్నారు. అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులను సమన్వయం చేసుకుంటూ హరికృష్ణ మండలాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా తీర్చిదిద్ది, జిల్లాలోని రెండు పర్యాయాలు ఉత్తమ ఎంపీపీగా ఉత్తమ మండలంగా రెండు సార్లు ఉత్తమ అవార్డులు తీసుకోవడం జరిగిందని సునీతా లక్ష్మారెడ్డి గుర్తు చేశారు. కెసిఆర్ హయంలో దంపు యాడ్లు, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు, ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్, తెలంగాణకు హరితహారం, ఇలా అన్ని రకాల పనులు జరిగి ఇప్పుడు గ్రామాలు పచ్చగా కనిపిస్తున్నాయని, గ్రామీణ వాతావరణం పూర్తిగా మారిపోయిందని ఆమె గుర్తు చేశారు. ఇప్పుడున్న ప్రభుత్వం ఎప్పుడు కూలిపోతుందో తెలవదని మీరంతా ప్రజలకు అందుబాటులో ఉండాలని ముఖ్యంగా గ్రామాలలో ప్రజలకు త్రాగునీటి కొరత, కరెంటు సమస్య రానివ్వకుండా చూడాలని ఆమెహిత బోధ చేశారు. పార్టీలకు అతీతంగా మండల అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ లు ప్రవీణ్, కిషన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, పంచాయతీరాజ్ డిఈఈ రాధిక, తహసిల్దార్ శ్రీనివాస్ చారి, ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు లాయక్, ఎంఈఓ బుచ్చా నాయక్, ఎంపీవో తిరుపతి రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నరేందర్ రెడ్డి, మండల పరిషత్ సూపరిండెంట్ చంద్రశేఖర్, ఎంపీటీసీలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



## జీలుగా పచ్చిరొట్టతో అధిక దిగుబడి

**తూప్రాన్ జూన్ 28(జనం సాక్షి):** రైతులు తమ పంట పొలాలలో జీలుగా పచ్చిరొట్ట పంటను వేస్తే అధిక దిగుబడి వస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు తెలిపారు మండలంలోని అల్లాపూర్ యావపూర్ గ్రామాల్లో జీలుగ, పత్తి వరి నారుమడ్లను పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు వరి నారుమడులో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించారు. పంటల్లో అధిక దిగుబడి కొరకు పచ్చిరొట్ట ఎరువులను సాగు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గంగుమల్లు ఏఈవోలు సింధు సంతోష్ , రైతులుపాల్గొన్నారు.



## తోటి డ్రైవర్‌కు సాయం

**కొండపాక, జూన్ 28 (జనం సాక్షి)** కొండపాక మండల కేంద్రంలో హనుమాన్ ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ సభ్యుడు కొమ్ము బాలయ్య శుక్రవారం అనారోగ్య కారణాల రీత్యా మరణించాడు. స్థానిక హనుమాన్ ట్రాక్టర్ డ్రైవర్స్ అందరూ కలిసి నిరుపేద కుటుంబానికి చెందిన దివంగత బాలయ్య కుటుంబానికి రూ.30 వేలు లు ఆర్థిక సహాయము అందజేశారు. దాతలు స్పందించి దివంగత బాలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని సంఘం అధ్యక్షుడు,సభ్యులు కోరారు.

## పంచాయతీ కార్మికులకు వేతనాలను విడుదల చేయాలి

**కొండపాక,జూన్,28(జనం సాక్షి):** గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు వెంటనే చెల్లించాలని కుకునూరు పల్లి మండల గ్రామపంచాయతీ కార్మి కుల అధ్యక్షుడు భోగి సాయికుమార్ ప్రభుత్వాన్ని కోరారు. గత 8 నెలలుగా తమకు వేతనాలు రావడం లేదని అప్పులు తీసుకువచ్చి కుటుం బాలను పోషించుకుంటు న్నామని అన్నారు. శు క్రవారం కుకునూరుపల్లిలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలంలో



60 మంది పైగా గ్రామపంచాయతీ సిబ్బంది విధులలో ఉన్నారని వారికి వెంటనే వేతనాలను చెల్లించాలని సాయికుమార్ ప్రభుత్వాన్ని కోరారు.తమకు వచ్చే అరకొర వేతనాలను నెలల తరబడిచెల్లించడం లేదని కుటుంబాల పోషణ భారంగా మారిందని అన్నారు. ప్రతిరోజు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం కోసం ఉదయం నుండి సాయంకాలం వరకు గ్రామ కోసం పాటుపడుతున్న సిబ్బందికి వేతనాలు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యలపై ప్రభుత్వ అధికారులు స్పందించి వేతనాలు అందే విధంగా చూడాలని ఆయన కోరారు.

# బీర్ల అయిలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

**యాదగిరి గుట్ట నుండి కొమురవేల్లికి పాదయాత్ర**

**చేర్యాల జూన్ 28 (జనంసాక్షి) :** ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు మంత్రి పదవి దక్కాలని రావాలని కోరుతూ శుక్రవారం యాదగిరిగుట్ట లక్ష్మీ నర్సింహా స్వామి పాదాల చెంత నుండి చేర్యాల మీదుగా కొమురవేల్లి మల్లికార్జున స్వామి దేవాలయం వరకు పాదయాత్ర చేశారు. వారికి కురుమ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, డివిజన్ నాయకుడు బండారి కనకయ్య లు ఘన



స్వాగతం పలికారు. అనంతరం మల్లికార్జున స్వామిని దర్శించుకుని ముడుపు కట్టి నూట ఒక్క కొబ్బరి కాయలు కొట్టి మల్లన్న స్వామిని వేడుకున్నారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సామాన్య గొర్రెల కాపరి కురుమ కులంలో పుట్టిన బీర్ల అయిలన్న ఆలేరు నియోజకవర్గమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా పేద ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నారని, పేద మధ్యతరగతి ప్రజలకు, కురుమ సామాజిక వర్గానికి న్యాయం జరుగాలంటే బీర్ల ఐలన్నకు మంత్రి మండలిలో అవకాశం కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో బండి అశోక్, గుండు నర్సింహా గౌడ్, కొకుట్ల బాల్ రెడ్డి, కూరగాయల కృష్ణ, పచ్చిమడ్ల మనోజ్, పసుల శ్రీనివాస్, సుగుడు వెంకట్ రెడ్డి, ఆవుల జహంగీర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీర్ పరిశ్రమ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోండి

**సిపిఎం తహసిల్దార్‌కు వినతి**

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.నర్సిములు**

**కొండాపూర్ జూన్ 28: (జనం సాక్షి)** కొండాపూర్ మండలం మల్లెపల్లి, మాందాపూర్ గ్రామాలలో బీర్ కంపెనీ సీసాల గోదాములు ఆరు చోట్ల నిర్వహిస్తూ సుమారు ',నాలుగు వందల'మంది కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం. నర్సిములు డిమాండ్ చేశారు. బీహార్,మహారాష్ట్ర,కర్ణాటక,ఉత్తరప్రదేశ్, అస్సాం రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకువచ్చి వెట్టి చాకిరి చేయిస్తున్నారని కనీస సౌకర్యాలు అయినటువంటి ఈఎస్ఐ, పిఎఫ్, బోనస్, ఓటి డబల్, గ్లౌజ్‌లు, షూస్, క్యాంటీన్ సౌకర్యాలు కూడా కల్పించకుండ పనిచేస్తున్న యాజమాన్యంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కనీస వేతనం 'ఇరవై ఆరు వేలు' ఇవ్వాలని, మగవారికి రోజు వేతనం 'ఐదు వందల'రూపాయలు ఆడవారికి 'నాలుగువందల' రూపాయలు ఇస్తూ సీసాలు తగిలిన ఎలాంటి హాస్పిటల్ ఖర్చులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈఎస్ఐ సౌకర్యం వెంటనే కల్పించాలని ఈఎస్ఐ ఉంటే ఆరోగ్యం బాగోలేనటువంటి పరిస్థితుల్లో హాస్పిటల్ కుటుంబం అందరికీ ఉపయోగపడుతుందని



అన్నారు.పిఎఫ్ ను కూడా జమ చేయాలని కార్మికుడి రిటైర్మెంట్ సమయంలో ప్రావిడెంట్ ఫండ్ ఉపయోగపడుతుందని కనీస సౌకర్యాలను వెంటనే కల్పించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. మండల కార్యదర్శి కే. రాజయ్య పాల్గొన్నారు.

## నల్లమట్టి రవాణాపై కేసు నమోదు

**శివ్వంపేట జూన్ 28 (జనంసాక్షి):** మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల గ్రామ శివారు పటేల్ చెరువు ఎఫ్టిఎల్ ప్రాంతంలో నుంచి నల్లమట్టిని అదే గ్రామానికి చెందిన ఎల్లయ్యగారి కాంతారావు అనే వ్యక్తి అక్రమంగా హిటచి, టిప్పర్ల సహాయం మట్టిని తవ్వుతూ, నగర శివారులకు అక్రమంగా తరలిస్తున్నాడని నర్సాపూర్ ఇరిగేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బుజ్జి బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాంతారావుపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ శు క్రవారం తెలిపారు.

## నిద్రిస్తున్న వ్యక్తి పైకి దూసుకెళ్లిన జేసీబీ



**పశ్చిమ బెంగాల్‌కు చెందిన కూలి మృతి**

**చేర్యాల జూన్ 28 (జనంసాక్షి) :** మండలంలోని దొమ్మాట గ్రామంలో ఘోరం చోటు చేసుకుంది. గ్రామంలో చెరువు కట్ట పై నిద్రిస్తున్న ఓ వ్యక్తి పైకి అటువైపుగా పనుల నిమిత్తం వెళ్తున్న జేసీబీ డ్రైవర్ నిర్లక్ష్యంవల్ల తలపైకి ఎక్కించడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు అర్జున్ పట్ల లోని సింపుల్ ఫోర్స్‌లో పాలీహౌస్‌లో పనిచేసే గోపాల్ సర్దార్(50)గా గుర్తించారు. ఇతనికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నాడు. ఇతని పశ్చిమ బెంగాల్ రాష్ట్రం నుండి కూలి పని నిమిత్తం దొమ్మట గ్రామానికి వచ్చినట్లు తోటి కార్మికులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టినట్లు ఎస్ఐ దామోదర్ తెలిపారు.

# శాలిపేటలో విద్యార్థుల రాస్తారోకో



## ఇద్దరు ఉపాధ్యాయులను పంపిస్తామన్న ఎంఈఓ

**చిన్నశంకరంపేట జూన్ 28 (జనం సాక్షి)**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శాలిపేటలో విద్యార్థులు రోడ్డుపై రాస్తారోకో చేపట్టారు. శాలిపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నలుగురు టీచర్లు, దీంతోపాటు పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేకపోవడంతో విద్యార్థులు రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు విద్యాభ్యాసం ఎలా అని భావిస్తున్నారు. ఈ పాఠశాలలో కేవలం నలుగురు టీచర్లు ఉండడంతో విద్యార్థులక్ను సరియైన విద్య అందకపోవడంతోనే చాలామంది విద్యార్తిని విద్యార్థులు ఫెయిల్ అయినా మని విద్యార్థులు అన్నారు మాకు సరియైన టీచర్లను పంపించి విద్యను సరిగా అందించాలని విద్యార్థులు కోరారు. విద్యార్థులు శుక్రవారం గ్రామంలోని రోడ్డుపై రాస్తారోకో నిర్వహించగా వా హణాలు నిలిచిపోయాయి. ఉపాధ్యాయుల ట్రాన్స్ఫర్స్ ఇరువురి ఉపాధ్యాయులను పంపిస్తానని ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ వైస్ చైర్మన్ సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ సాయం పోచయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ నియామకాలు

## ప్రిన్సిపల్ మొహమ్మద్ అస్లాం

**జహీరాబాద్, జూన్ 28 (జనం సాక్షి)**

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి తాత్కాలిక లెక్చరర్లను అతిథి అధ్యాపకులుగా నియమించడం కోసం కమిషనర్ అఫ్ ఎడ్యుకేషన్ ద్వారా నోటిఫికేషన్ విడుదల చేశారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ముహమ్మద్ అస్లాం తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల జహీరాబాద్ లో ఉర్దూ 01, కామర్స్ ఉర్దూ మీడియం 01, కంప్యూటర్ అప్లికేషన్స్ ఇంగ్లీష్ మీడియం 01, కెమిస్ట్రీ ఇంగ్లీషు మీడియం 01, 'కెమిస్ట్రీ ఉర్దూ మీడియం 01. మొత్తం (05) పోస్ట్ లు ఖాళీల పైన తాత్కాలిక గెస్ట్ ఫ్యాకల్టీ నుండి ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానించబతున్నారు. పోస్ట్‌లకు సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో అభ్యర్థి తప్పనిసరిగా జనరల్‌కు కనీసం 55 శాంతం, ఎసి, ఎస్టీ అభ్యర్థులకు 50శాంతం కనీస మార్కులను కలిగి ఉండాలని అన్నారు. అభ్యర్థులకు బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు సంబంధిత భాషలో బోధించాల్సి ఉంటుంది. గెస్ట్ ఫ్యాకల్టీ ఎంపికైన అభ్యర్థులకు రోజుకు గరిష్టంగా నాలుగు గంటల భోధన, నెలవారీ (72) గంటల వరకు గౌరవ వేతనం ఇవ్వబడుతుంది. ఎంపికైన అభ్యర్థుల సేవలు విద్యా సంవత్సరం ముగిసే వరకు మాత్రమే వినియోగించబడతాయి. ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తును తమ వ్యక్తిగత, విద్యా



వివరాలతో పాటు ఫోన్ నంబర్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్ కాపీలతో జూలై 2వ తేదీ మంగళవారం సాయంత్రం 4 గంటలలోపు జహీరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్యాలయం నందు సమర్పించాలని తెలియజేశారు. ఇంటర్వ్యూ తేదీ అభ్యర్థికి ఫోన్ ద్వారా సమాచారం తెలియజేయబడుతుందని తెలిపారు.



# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం

## ముఖ్యఅతిథిగా హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి

**కౌడిపల్లి జూన్ 28 (జనం సాక్షి)**

మెదక్ జిల్లా కౌడిపల్లిలో జూన్ 28 శుక్రవారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి హాజరయ్యారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడి గ్రామ అభివృద్ధికి తోడుపడ్డ ప్రతి ఒక్క కార్యకర్త కి అభినందనలు తెలియజేశారు, రాబోయే ఎన్నికల్లో మీరు మరింత ఉన్నత స్థాయికి చేరాలని కోరారు. గ్రామాల్లో ఉన్న సమస్యలు పూర్తిస్థాయిలో కానీ పనులు ఏవైనా ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. అధికారులు కూడా సమస్యలపై స్పందించి వెంటనే పెండింగ్లో ఉన్న పనులన్నీ పూర్తిస్థాయిలో నిర్వహించేందుకు కృషి చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కవిత అమర్ సింగ్,ఎంపీపీ రాజు నాయక్, మండల అధ్యక్షుడు సారా రామ గౌడ్, తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ సెక్రటరీలు, ఆయాశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి



## ఏఐఎస్ఎఫ్ ర్యాలీ ధర్నా

**జహీరాబాద్, జూన్ 28 (జనం సాక్షి)**

విద్యార్థులకు బకాయపడ్డ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఆర్డీవో కార్యాలయం వరకు అఖిలభారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ సుకుమారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కన్వీనర్ దత్తు రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 6వేల కోట్ల పైచిలుకు స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్ మెంట్ తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అలాగే కళాశాలలో ఉన్న సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. కనీసం ఈ ప్రభుత్వం అయినా విద్యార్థులకు జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసే విధంగా చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అశోక్, ప్రవీణ్, ఇసాక్ విద్యార్థులు పాల్గొన్నారు.

# తూప్రాన్ సిఐగా రంగకృష్ణ

**తూప్రాన్ జూన్ 28( జనం సాక్షి):**




మెదక్ జిల్లా తూప్రాన్ పోలీస్ స్టేషన్ కు( సీఐ )సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రంగా కృష్ణ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన సీఐ రంగా కృష్ణ మాట్లాడుతూ ఇంతకుముందు సిద్దిపేట జిల్లా. మెదక్ జిల్లాలో సీఐగా పనిచేసి బదిలీపై తూప్రాన్ కావడం జరిగిందని తెలిపారు. తూప్రాన్ పట్టణ, మండల, డివిజన్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి శాంతి భద్రత పరిరక్షణలో ప్రజలు పోలీసులకు పూర్తిగా సహకరించాలని . ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తానని మీడియా సమావేశంలో తెలిపారు



# వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే

**కంగ్టి జూన్ 28 (జనం సాక్షి)**

కంగ్టి మండలం బాన్సువాడ గ్రామానికి చెందిన సాయిలు కుమారుడు గంగారం వివాహం తాడ్కల్ దేవి ఫంక్షన్ హాల్ లో జరగగా ఈ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల జడ్పిటిసి ఆంజనేయులు, కో ఆప్షన్ సభ్యులు హైమద్, ఎంపీటీసీ అంబదాస్, నాయకులు కృష్ణ ముదిరాజ్, మాణిక్ రెడ్డి, దత్తు, దత్తు సేట్ తదితరులు ఉన్నారు.



# అర్ధరాత్రి వరకు ఆకస్మిక తనిఖీలు

**న్యాల్ కల్, జూన్ 28,(జనం సాక్షి)**

జిల్లా ఎస్పీ, స్థానిక డిఎస్పి ఆదేశం మేరకు పోలీసులు ఆకస్మిక తనిఖీ చేపట్టారు. జహీరాబాద్ గ్రామీణ వలయాధిపరి (సీఐ) మహమ్మద్ మైనుద్దీన్, స్థానిక ఎస్ఐ రాము నాయుడు, రాయికోడ్, ఝరాసంఘం ఎస్ఐ లతో పాటు పోలీసుల సిబ్బంది రాత్రి 9 గంటల నుండి తెల్లవారు వరకు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మండలంలోని జహీరాబాద్ - బీదర్, అల్లాదుర్గ - మెటల్ కుంట రోడ్డు, గంగ్వార్ ప్రధాన కూడలి వద్ద తనిఖీలు నిర్వహించారు. పదుల సంఖ్యలో వాహనాలను తనిఖీ చేయగా సరైన పత్రాలు లేని ఎనిమిది వాహనాలను పోలీస్ ఠాణాకు తరలించారు. ఆరు వాహనాలపై జరిమానా విధించారు.



# ఆపరేషన్ స్మైల్ -10 వచ్చేనెల 1 నుండి 31 వరకు నిర్వహించాలి

## జిల్లా ఎస్పీ శ్రీమతి డి జానకి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

14 ఏళ్ల లోపు వయసుగల బాల బాలికల సంరక్షణ కై ఈ ఆపరేషన్ స్మైల్ - 10 నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ డి. జానకి తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఆపరేషన్ స్మైల్ - 10 సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. జిల్లాలోని వ్యాపారస్తులు మరియు ఇతర చిన్న చిన్న షాప్‌ల యజమానులు 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకోరాదని, ఎవరైనా పెట్టుకుంటే బాల కార్మికుల చట్టం కింద వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు, జిల్లా కేంద్రంలోనీ కూడళ్ల దగ్గర భిక్షాటన చేస్తున్న పిల్లలను కూడా రెస్క్యూ చేయాలని , అలాగే తప్పిపోయిన పిల్లల వివరాలు కూడా దర్పన్ యాప్‌లో అప్లోడ్ చేయాలని ఆమె సూచించారు. అధికారులు అందరూ కూడా సమన్వయంతో పని చేయాలని, బాల్యవివాహాపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రాములు, డిఎం హెచ్ఓ కృష్ణ, సిడబ్ల్యూసి చైర్పర్సన్ ఎండి. నయీముద్దీన్, డిసిఆర్‌బి డిఎస్‌పి రమణా రెడ్డి, లేబర్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.



## డెంగు వ్యాధి నివారణ కొరకై అవగాహన

వనపర్తి బ్యూరో జూన్28( జనంసాక్షి)

33వ వార్డులో డెంగ్యూ వ్యాధి నివారణ కొరకై ఫ్రైడే డ్రై డే కార్యక్రమం సందర్భంగా వర్షపు నీళ్లు నిలువ ఉండకుండా పరిసర ప్రాంతాలని శుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రతి కుటుంబానికి స్థానిక కౌన్సిలర్ పుఒగులం అలేఖ్య తిరుమల్ మరియు మున్సిపల్ సిబ్బందితో వార్డు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తిరుమల్, వార్డ్ ఆఫీసర్ మోహన్, సానిటరీ ఇన్సార్జి ఉమామహేశ్వర్ రెడ్డి, అంగన్వాడి టీచర్ పద్మ, ఆశా వర్కర్ కార్మికులు పాల్గొన్నారు.



## ఏకకాలంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ కే దక్కుతుంది


### పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి

గండీడ్ జూన్ 28 (జనం సాక్షి)

ఏకకాలంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ కాంగ్రెస్కే దక్కుతుందని పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం గండీడ్ మండల కేంద్రంలో 48 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఏకకాలంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష రూపాయల రైతు రుణమాఫీ చేసిందని, ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తున్నదని అన్నారు. గృహ జ్యోతికి దరఖాస్తులు చేసుకొని వారు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. రంగారెడ్డిపల్లి, కమలాపూర్, గోవింద్ పల్లి జానంపల్లి గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ముందు ఉంటుందని, నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవి రాజ్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, తాసిల్దార్ నాగలక్ష్మి, డిసిసి సభ్యులు నరసింహారావు, ఎంపిటిసిలు శైలజ బాలవర్ధన్ రెడ్డి, చిట్లపల్లి బాలయ్య, వెంకటరామిరెడ్డి, పార్టీ నాయకులు రాగిరి శ్రీనివాస్ రెడ్డి, ఆశి రెడ్డి, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వా ఆస్పత్రిని సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్

ఆత్మకూరు జూన్ 28 (జనం సాక్షి)



ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో శుక్రవారం వన పర్తి జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ చంద్రశేఖర్ రాజు ఈరోజు ఉదయం 07:30 గం.లకు 10వ వార్డ్లో గల సివిల్ హాస్పిటల్ను సందర్శించి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి గౌరవ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి. ఎం.గాయిత్రి రవికుమార్ యాదవ్, కమిషనర్ ఏ నాగరాజు వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ తబస్సుమ్ మోసిన్ , వార్డు ఆఫీసర్ల, ఆశ వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# యువత చేతిలోనే దేశ భవిష్యత్తు

- సమస్యలు నా దృష్టికి తెస్తే పరిష్కరిస్తా
- ఉచితంగా స్టడీ మెటీరియల్ అందిస్తా
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందించే పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో విద్య కు అధిక ప్రాధాన్యత ఇస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అండగా నిలుస్తుందన్నారు. ఇంటర్ విద్య మన భవిష్యత్తుకు పునాది వేసి మన భవిష్యత్తు గమనాన్ని నిర్ణయించే సమయమని ఈ సమయాన్ని సరిగ్గా ఉపయోగించుకుంటే మీ భవిష్యత్తు కు బంగారు బాటలు వేసుకోవచ్చని అన్నారు. చెడు అలవాట్లకు , చెడు స్నేహితులకు దూరంగా ఉంటూ మీ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని, జీవితంలో ఏదైనా లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఎమ్మెల్యే విద్యార్థులతో మమేకమై వారి లక్ష్యాలను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అధ్యాపకులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ కళాశాల నుంచి డాక్టర్లుగా, ఇంజనీర్లు గా తయారు చేయడానికి కృషి చేయాలని ఆయన అధ్యాపకులకు కోరారు. కావాల్సిన మెటీరియల్స్ ను అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఆయన హామీ ఇచ్చారు. రానున్న ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అందరూ కృషిచేసి ఈ



కళాశాలకు పేరు ప్రతిష్టలు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంతాచారి, ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ, టీపీఆర్టీయు వ్యవస్థాపక అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, లెక్చరర్స్ నర్సింహ్మారెడ్డి, నందూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిని వదిలిపెట్టం

### టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్

ఆత్మకూరు జూన్ 28 (జనం సాక్షి)

ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూములను మునిసిపాలిటీకి చెందిన 10% భూములను కబ్జా చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలోని అన్యాయక్రాంతమైన భూములను గద్వాల్ టౌన్ ఆఫీసర్ "సుధాకర్" పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు "నల్గొండ శ్రీనివాసులు" మాజీ జెడ్పిటిసి "బాలకృష్ణ" మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు "రాయచూరు పరమేష్" గారు మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కొందరు అధికారాన్ని అడ్డం పెట్టుకొని యదేచ్చగా అక్రమాలకు భూ కబ్జాలకు పాల్పడ్డారని తెలిపారు శిఖం భూములు ఆలయ



భూములు చివరకు నాలాను కూడా కబ్జాలు చేసి వాటిపైన కాంప్లెక్సులు నిర్మించారని అన్నారు. వెంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన 44 ఎకరాల ఇప్పటికే 4ఎకరాల భూమి కబ్జా చేసి ప్లాట్లు చేసి అమాయకులకు విక్రయించారు. కబ్జాకు గురైన ఈ దేవాలయ భూమిని కబ్జాకోరుల చెర నుండి విడిపించి స్థానిక. మక్తల్ శాసనసభ్యులు "వాకిటి శ్రీహరి" సహకారంతో 25 లక్షల రూపాయలతో ఈ ఆలయ భూములను సుందరంగా తీర్చిదిద్ది ఆత్మకూరు పట్టణ ప్రజలకు కానుకగా అందజేస్తామన్నారు కబ్జా దారుల నుండి తమ కార్యకర్తలకు బెదిరింపులు వస్తున్నాయని అటువంటి బెదిరింపులకు కాంగ్రెస్ పార్టీ భయపడదని హెచ్చరించారు ఇప్పటికైనా కబ్జా చేసిన వారు ఆ భూములను స్వచ్ఛంతంగా వదుకోవాలని హితో పలికారు లేనిపక్షంలో ప్రభుత్వమే స్వాధీనం చేసుకుంటుందని హెచ్చరించారు. కబ్జా గురవుతున్న ఆలయ భూములు కబ్జాకు గురవుతున్న బిజెపి నాయకులు నోరు ఎత్తకపోవడం ఆశ్చర్యం కలిగించిందన్నారు జపం చేసే నాయకులు ఎల్లప్పుడు దేవుని జపం చేసే నాయకులు భూములు అన్ని అక్రంతమవుతున్న పట్టించుకోకపోవడం దారుణమన్నారు ఇప్పటికైనా వారు కూడా తమతో కలిసి వచ్చి కబ్జాకు గురైన భూములను కాపాడవలసిన బాధ్యత బిజెపి నాయకుల పైన కూడా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



### మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

వనపర్తి, జూన్28 (జనం సాక్షి):

వనపర్తి పట్టణ మున్సిపల్ పరిధిలోని 30 వార్డ్ జంగిడి పురం ,విజయ నగర్, సాయి నగర్ నంది హిల్స్ కాలనీల్లో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ డ్రై డే కార్యక్రమంలో పాల్గొని ప్రజలను పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డ్రై డే కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి అధికారులతో కలిసి తిరిగి ప్రజలను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ మన ఇంటి చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇండ్లలో, పూలతోట్లలో, ఖాళీ టైర్లలో, టెంకాయ బోండాల్లో, సంపులలో కూలర్ లలో నీటి నిలువను ఉంచకుండా చూసుకోవాలని, నీటి నిల్వ ఉండడం ద్వారా దోమలు ప్రబలి రోగాలు బారిన పడే అవకాశం ఉందని ప్రజలకు చెప్పారు. ఎక్కడ కూడా నీటి నిల్వ ఉంచకుండా చూడాలని, ఎప్పటికప్పుడు పారబోయాలని సూచించారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సాయికిరణ్, కామాటి సుందర్, కాలనీ అధ్యక్షులు కురుమన్న, జంగిడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## గుమ్మడం మాజీ ఎంపీటీసీకి ప్రొఫెసర్ కోదండరాం పరామర్శ

పెబ్బేరు జూన్ 28 (జనం సాక్షి):

పెబ్బేరు మండల పరిధిలోని గుమ్మడం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఉషారాణి అనారోగ్యం చేత హైదరాబాద్ శ్రీకర హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం రాత్రి విషయాన్ని ఆమె భర్త అయిన తెలంగాణ విద్యావంతుల వేదిక కోశాధికారి టీజీ శ్రీనివాస్ ద్వారా విషయాన్ని తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని, వైద్యులను కోరారు. మాజీ ఎంపీటీసీ ఉషారాణితో మాట్లాడుతూ, అతి తొందరలో కోలుకొని తిరిగి ప్రజా సేవకు అంకితం కావాలని, మీ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చి ధైర్యం చెప్పారు.